بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 20.05.2016 (Telugu)

ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో షైతాన్‌ది చివరి యుద్ధము. కాని మనము మన ఆచరణల ద్వారా, అధికారుల వ్యవహార శైలి వలన మన పిల్లలను, యువకులను షైతాన్ అభిమానంను చూపించి తన ఆధినంలోకి తీసుకున్నచో షైతాన్‌కు అవకాశంను కల్పించినవార మగుదుము. కావున ప్రతి అధికారుడు ముందుగా తనను తాను షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, మరియు జమాఅత్ సభ్యులను కూడ రక్షించుటకు ప్రయత్నించవలెను.

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 20.05.2016 తేదీన మస్జిద్ నాసెర్ -గోటన్ బర్గ్ స్వీడన్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూరఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నూర్ అధ్యాయములోని 22 వ సూక్తిని పఠించి ఇట్లు ప్రసంగించిరి.

అనువాదం :“ ఓ విశ్వాసులారా! షైతాన్ అడుగు జాడలో నడవకుము, షైతాన్ అడుగు జాడలో నడుచువారు షైతాన్ పాపముల, అయిష్ట విషయాల ఆజ్ఞలను ఇచ్చునని తెలుసుకొనవలెను. అల్లాహ్ అనుగ్రహము, కనికరము మీపై లేనిచో ఎన్నటికి మీలో నుండి ఎవరు పవిత్రులుగా ఉండరు. కాని అల్లాహ్ కోరువానిని పవిత్రునిగా చేయును. అల్లాహ్ అధికముగా ప్రార్ధనలను వినువాడు, సర్వజ్ఞుడు.

అల్లాహ్ తాలా ఈ సూక్తిలోనే కాకుండా అనేక సూక్తులలో మానవజాతిని షైతాను అడుగు జాడలలో నడవకుము అని హెచ్చరించడమైనది. షైతాన్ అల్లాహ్ యొక్క అవిధేయుడైనందు వలనే ఈ విధముగా ఆదేశించడమైనది. అల్లాహ్ తాలా యొక్క ఆదేశాలను భిన్నంగా నడుచుకొంటున్నది. తిరుగుబాటు తత్వం దానిలో గలదు. ఏవరైతే అల్లాహ్ తాలా పట్ల అవిధేయతను ప్రదర్శించుదురో, అతని ఆదేశాలకు భిన్నంగా నడుచు కొందురో వారిని అనుసరించే వారికి కూడ షైతాన్ తాను అనుసరించుచున్న విధానాన్నే నేర్పును. ఫలితంగా షైతాన్ నరకంలో ఇంధనంగా మారడమేగాకా తనను అనుసరించుచున్న వారిని కూడ నరకానికి ఇంధనంగా మార్చివేయును. వీటినన్నింటిని వివరంగా తెలుపుచు అల్లాహ్ తాలా మరల ఈ విధముగా తెలుపెను. షైతాన్ మీ ప్రమాధకరమైన శత్రువని తెలపిన కూడ మీకు అర్ధం కావడం లేదా? అందుకే ఆ శత్రువు నుండి దూరముందుము. కొందరు ఏ విధముగా ఉన్నారనగా వారికి ధర్మము గూర్చి ఏ మాత్రం ఆసక్తి లేదు. పైగా వారికి స్వర్గం, నరకం అనే వాటి పట్ల ఏ మాత్రం అవగాహణ లేదు. వారికి దేవుని పైనే పూర్తి విశ్వాసం లేదు. అంతేగాకుండా వారికి ధార్మిక విషయాలు అర్ధం కావు. వారు కూడ అర్ధం చేసుకొనుటకు ప్రయత్నించరు. ఇలాంటి వారే షైతాన్‌ను అనుసరించువారు. కాని వీరిలో కొందరు విశ్వాసులమని ప్రకటించు కొంటూనే షైతాన్ అడుగు జాడలో నడుచువారం కూడ గలరు. లేదా అవివేకంతో కొన్ని దుష్కార్యములు చేపట్టి లేదా అల్లాహ్ తాలా ఒడిలోకి చేరుటకు పూర్తిగా ప్రయత్నించకుండా షైతాన్ అడుగు జాడలో నడుచెదరు లేదా నడుచుటకు ప్రయత్నించెదరు. అందువలనే అల్లాహ్ తాలా ఈ సూక్తిలో షైతాన్ అడుగుజాడలో నడవకుము అని హెచ్చరించుచున్నాడు. అంతేగాకా విశ్వాసులకు జాగ్రత తెలుపుచు, మేము విశ్వసించినాము, ఇస్లాంను స్వీకరించినాము, మేము ఎలాంటి అందోళన చెందవలసిన అవసరం లేదని మీరు భావించకుడు, ఎందుకనగా ఇప్పుడు కూడ మీకు షైతాన్‌తో అంతే ప్రమాదం గలదు. ఏ విధముగానైతే ఒక అవిశ్వాసి షైతాన్ చేతికి చిక్కునో అదే విధముగా ఒక విశ్వాసి కూడ షైతాన్ చేతికి అతి సునాయాసంగా చిక్కును. అందువలనే ప్రతి విశ్వాసి తనను తాను షైతాన్‌నుండి రక్షించుకొనుటకు ఎల్లప్పుడు అల్లాహ్ తాలాను గుర్తు చేసుకుంటూ ఉండవలెను. విశ్వాసిగా ప్రకటించుకుంటునే షైతాన్ అడుగుజాడలలో నడుచే వారిని ప్రతి రోజు మనము ఈ ప్రపంచములో ఎందరినో చూస్తూనే ఉంటాము. కాని వాస్తవానికి ఈ విషయంలో అల్లాహ్ తాలా ఎన్నొ జాగ్రతలు నేర్పెను. ఎన్నో సార్లు హెచ్చరించెను. ఉదా॥ పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను, ఎవరైన ఒకరు ఒక విశ్వాసిని హతమార్చినచో అతడు నరకంనకు ఇంధనమగును. నేడు ముస్లిం ప్రపంచములో జరుగుచు న్నదంతయు ఏమిటి? పరస్పరం ఒకరి కొకరు హతమార్చుకుంటు షైతాన్ అడుగు జాడలోనే నడుచున్నారు. అంతేగాకుండా అనవసరమైన ఉగ్రవాద దాడులతో సమూహాలకు సమూహాలుగా హతమార్చుచున్నారు. ఇవన్నియు షైతాన్ పనులే. నరకంనకు తీసుకవెళ్ళు పనులే. వాస్తవానికి ఇవన్నియు షైతాన్ ప్రలోపాలకు బానిసలుగా మారి స్వర్గం సాధించవలెననే ఉద్దేశముతో చేయుచున్న పనులే. ఈ పనులు చేసినచో స్వర్గంను పొందేదరని భోధించును. కాని అల్లాహ్ తాలా ఈ పనులు చేసినచో స్వర్గంనకు కాకుండా నరకంనకు వెళ్ళేదరని తెలుపుచున్నాడు. ఎందుకనగా మీరు షైతాన్ అడుగుజాడలోనే నడుచున్నారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: ఉగ్రవాద దాడులు చేయువారు, ఇతరులను హతమార్చు వారే షైతాన్ అడుగు జాడలలో నడుచున్నారని అర్ధం కాదు. మానవుడు అల్లాహ్ తాలా యొక్క అతి చిన్న ఆదేశాలను కూడ ఆచరించకపోయనను అతడు కూడ మెళ్ళ మెళ్ళగా షైతాన్ సన్నిదికి చేరుకుంటున్నాడనియే అర్ధం. అందుకే చాలా జాగ్రత వహించవలసిన అవసరం ఎంతైన కలదు. షైతాన్ మానవులను మభ్యపెట్టచు చెడుల వైపు ఆసక్తిని పెంచుతు, అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించకుండా చేసినప్పుడు అది బహిర్గతంగా మీరు అల్లాహ్ తాలా నుండి దూరం ఉండుడు, ఈ ఈ దుష్కార్యములు తలపెట్టుము అని చెప్పకుండా సత్కార్యముల వేషధారణతో దుష్కార్యములు చేయించును. నేను పఠించిన ఈ సూక్తిలో షైతాన్‌ను అనుసరించినచో చెడులు ఏవిధముగా వ్యాపించును, ఈ చెడులు ఏవిధముగా అంచలంచలుగా వ్యాపించుచు ఒక పెద్ద ప్రాంతాన్నే ఆవహించుకొనును అనే విషయాలను గూర్చియే వివరించడమైనది. ఒక అడుగు తదుపరి మరో అడుగు వేస్తున్నచో చెడులను వ్యాపింప జేయుచున్నారని అర్ధం.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి, ఈ సమాజంలో పరదాకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా సంభాషించుకోవడం జరుగుతుంది. వారి దృష్టిలో పరదాను పాటించకపోవడం చెడు విషయం కాదు. ఈ విషయంలో వారికి శాసనపరమైన ఆదేశం ఏ మాత్రం అవసరం లేదు. కొందరు యువతులు మనోదైర్యం కోల్పోవడం వలన ఇతరులు ఏవిధముగా భావించుకొందురో అనే భావన వలన పరదాను పాటించుటలో నిర్లక్ష్యం వహించుదురు. కాని పరదాను పాటించుటను తిరస్కరించు మహిళలకు, యువతులకు దీనిని పాటించుట దైవాదేశమని, ఆ ఆదేశం పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదనే విషయం జ్ఞప్తికి రాదు. అల్లాహ్ తాలా ఆదేశాన్ని పాటించకపోవుటలో భిడియపడవలెను కాని అతని ఆదేశాన్ని పాటించుటలో భిడియ పడకూడదని తల్లి దండ్రులు వారి పిల్లలకు బాల్యంనుండే నేర్పవలెను. అదే విధముగా యువకులలో కూడ స్వతంత్రపు సమాజం వలన సమాజపు చెడులు వారికి తెలియకుండానే వారిలో ప్రవేశించును. యువకులు ఒక చెడుకు అలావాటు పడినచో వారిలో అనేక చెడులు చోటు చేసుకొనును. కావున షైతాన్ దాడులను నుండి రక్షించుకొనుటకు కార్యాచరణను ఎంతగా పటిష్టం చేసుకోవలెననగా వాటి దాడులనుండి కేవలం రక్షించుకోవడమే గాకుండా, ఆ దాడులకు దీటుగా సమాధానం కూడ ఇవ్వవలెను. షైతాన్ ప్రేమను ప్రేమగా భావించకుండా, దానిని మీలో ప్రవేశించకుండా జాగ్రతగా చూసుకొనుము. అంతేగాకుండా అనుక్షణం క్షమాపణలు కోరుకుంటు అల్లాహ్ తాలా శరణంలో చేరుకోనుటకు ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాయే షైతాన్ నుండి మనకు పూర్తి రక్షణను కల్పించును. మరియు క్షమాపణలను వేడుకొనుట ద్వారనే మానవుడు అల్లాహ్ తాలా రక్షణలోకి వచ్చును. ఏ మానవుడు కూడ తెలసి తెలసి పాపములు చేయవలెనని తలచడు. షైతాన్ సత్కార్యముల ప్రేరణలను కల్పించుచు దుష్కార్యములవైపు మళ్ళించును. సత్కార్యముల ఆశను చూపించి అల్లాహ్ తాలా శరణం నుండి ఒక విశ్వాసున్ని బయటకు తీసుకవచ్చును. కావున నేటి ఈ సమాజం పట్ల అహ్మదీయులందరు తమను తాము రక్షించుకొనుటకు తగిన చర్యలు తీసుకోవలెను. స్వేఛ్ఛ పేరుతో యువకులు , యువతులు ఏకాంతంలో కలసుకోవడం, కలసి మేలసి తిరగడంను ఇచట తప్పుగా భావించరు, అంతేగాకా కేవలం తెలివి తక్కువ యువతరం వలనే చేడులు వ్యాపించకుండా వివాహితులు కూడ స్వేఛ్ఛ, స్నేహం పేరున ఒకరి గృహాలకు మరొకరు ఎలాంటి అడ్డు అదుపు లేకుండా వస్తూ, పోతూ ఉండడం వలన కూడ చెడులు వ్యాపించుచున్నాయి. తద్వారా కుటుంబాలకు కుటుంబాలే కూలిపోవుచున్నాయి.

నేటి కాలంలో చేడులను ప్రేరేపించుటలో టి.విలు, ఇంటర్నెట్‌లు ముందంజలో ఉన్నాయి, అనేకుల గృహాలలో ఈ చెడులనే మనము ఎక్కువగా చూస్తూనే ఉంటాము. చిన్నల నుండి పెద్దలవరకు ఉదయం ఫజర్ నమాజ్‌కు రాకపోవుటకు గల కారణంను చూసినచో వారు అర్ధరాత్రి వరకు టి.విలు చూస్తూండడం లేదా ఇంటర్నేట్‌పై కూర్చోని ఉండడమని తెలుస్తుంది. వారి ప్రోగ్రాములను చూస్తూనే ఉంటారు. అందువలన వారు ప్రా:త కాలమునే నిద్రలేవడం జరుగదు. పైగా ఇటువంటి వారికి కనీసం ఉదయం నమాజ్‌కు మేల్కొనాలి అనే ఆలోచన కూడ రాదు. ఈ రెండు సాధానలు మానవున్ని ఎంత బద్ధకస్తున్ని చేస్తాయంటే, కేవలం ఒక సారి లేదా రెండు సార్లు నమాజ్‌లను వృధా చేయకుండా ప్రతి రోజు వారిని నమాజ్‌ల నుండి దూరంగానే ఉంచుతున్నాయి. అర్ధరాత్రి వరకు ప్రోగ్రాములను చూడడం, ఇంటర్నేట్‌ను వాడడం చివరికి వారికొక వ్యసనంగా మారుతుంది. అందుకే వారు ఉదయం నమాజ్ కొరకు మేల్కొనలేక పోవుచున్నారు. ఇలాంటి వారికి ఉదయం మేల్కొనడం కష్టతరం అవుతుంది. మరికొందరు ఫజర్ నమాజ్‌కు ఏమాత్రం ప్రాధాన్యతనివ్వరు. నమాజ్ ప్రాథమిక సూత్రాలలో ఒక్కటి. దానిని క్రమం తప్పకుండా సల్పవలెను. యుద్ధ సమయాలలో, బాధలలో, అనారోగ్యముగా ఉన్నాకూడ తప్పక చదువవలెను. అవసరమైనచో కూర్చొని సలుపవలసి వచ్చినను, పడుకొని సలుపవలసి వచ్చినను తప్పకుండా సలుపవలెను. యుద్ధ సమయాలలో, ప్రయాణంలో నమాజ్ యొక్క రకాతులను తగ్గించి చదువుకొనుము. మొత్తమునకు తప్పకుండా నమాజ్‌ను సలుపవలెను. సాధారణ వేళలలో పురుషులందరు సామూహికంగా మస్జిద్‌లలో, మహిళలు నిర్ణయిత సమయానికి

నమాజ్‌లను తప్పకుండా సలుపవలెను. కాని షైతాన్ ఒక ప్రపంచపు కార్యపు ఆశను చూపి ప్రజలను నమాజ్‌నుండి దూరం చేయును. చాలా గృహాలలో అశాంతి నెలకొనుటకు గల కారణం, పురుషులు పనులను వీడి టి.విలో, ఇంటర్నేట్‌లో పనికిమాలిన కార్యక్రమాలను చూస్తూ ఉండడం, భార్య, పిల్లల హక్కులను నెరవేర్చక పోవడం. అందుకే అహ్మదీయ గృహస్తులు ఈ వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోనుటకు ప్రయత్నించ వలెను. ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విశ్వాసులను షైతాన్ భారి నుండి రక్షించవలెనన్న చాలా అవేధన ఉండేది. వారు (స) మనకు ఈ దు:ఆను నేర్పించిరి. ఓ అల్లాహ్! మా హృదయాలలో ప్రేమను పుట్టించుము, మమ్ము సంస్కరించుము, మమ్ము క్షేమంగా చూడుము, మమ్ము అంధాకారంలో నుండి వెలుగులోకి తీసుక రమ్ము, మమ్ము అంతర్గత, బహిర్గత వాంచనల నుండి రక్షించుము. మా కొరకు మా చెవులలో, మా కన్నులలో, మా భార్య, పిల్లలలో శుభములను ప్రసాధించుము. మాపై నీ కరుణను పదే పదే కురుపించుము. నిశ్చయముగా నీవే ప్రాయశ్చిత్తంను స్వీకరించువాడవు, మరియు పదే పదే అనుగ్రహములను కురుపించువాడవు, మమ్ము నీ బహుమానములపై కృతజ్ఞతలు తెలుపువారిగా, మరియు వాటి ద్వారా శ్రేయస్సును పొందువారిగా, మా దు:ఆలను స్వీకరించుటకు అర్హులను చేయుము. ఓ అల్లాహ్! మాపై నీ అనుగ్రహములను పరిపూర్ణం చేయుము. ప్రపంచపు చెడు ఉత్సాహాల నుండి కాపాడుటకు, మరియు అన్ని రకాల చెడులనుండి రక్షించుటకు, షైతాన్ దాడుల నుండి రక్షింపబడుటకు మనకు నేర్పిన దు:ఆ ఇది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ ను అనుగ్రహించెను, అల్లాహ్ తాలా మన ఆధ్యాత్మిక విజ్ఞాన వివేకములకై వెబ్‌సైట్‌ను కూడ అనుగ్రహించినాడు. ఒకవేళ మనము మన శ్రద్ధను వీటిపై మళ్ళించినచో మన శ్రద్ధ ఎల్లప్పుడు వీటిపైనే యుండును. దీని ద్వార మనము అల్లాహ్ తాలా సామిప్యంను పొందు వారమగుదుము. మరియు షైతాన్ నుండి రక్షించబడిన వారమగుదుము. అహ్మదీయ గృహస్తులలోని ప్రతి ఒక్కరు ప్రతి వారం కనీసం ఎం.టి. ఏ ద్వారా జుమా ప్రసంగమునైన వినవలెననే ఒక దృఢ నిశ్చయమును , మరియు ప్రతి రోజు ఒక గంటపాటు ఎం.టి.ఏ లోని ఇతర కార్యక్రమాలను చూడవలెననే సంకల్పమును తప్పకుండా కల్గియుండవలెను. దీనిపై ఏవరైతే ఆచరించెదురో వారికి ప్రాపంచిక ప్రయోజనాలతో పాటు షైతాన్ నుండి విముక్తి కూడ లభించును. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకై మన దృష్టి కేంద్రికృత మగును. గృహాలలో శాంతి నెలకొనును. తద్వారా వారికి అల్లాహ్ తాలా ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు దు:ఆలలో తెల్పబడిన శుభములు కూడ లభించును.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పిరి: పిల్లలను మస్జిద్‌తో అనుసంధానం చేయడం తల్లిదండ్రుల భాధ్యత, అదే విధముగా ఉప శాఖల కార్యక్రమాలలో కూడ పాల్గోనునట్లు చర్యలు తీసుకోవలెను. ఇచట జమాఅత్ వ్యవస్థకు, ఉపశాఖలకు సూచించునది ఏమనగా ప్రత్యేకించి మీరు పిల్లలను, యువకులను సంరక్షించవలసిన భాధ్యత మీపై గలదు. అమ్మాయిలను యువతుల శాఖ సంరక్షించును. వీరందరిని జమాఅత్ వ్యవస్థతో అనుసంధానం చేయడం చాలా పెద్ద భాధ్యత. యువకుల శాఖ వారు అనేక స్వభావాలు కల్గిన యువకులతో సన్నిహిత్యంను పెంచు జట్టులను ఏర్పాటు చేయవలెను. భాధ్యత గల వారు వీరందరు ధర్మము వైపు మళ్ళునట్లు, మస్జిద్‌ల వైపు మళ్ళునట్లు వీరితో ప్రేమాగా వ్యవహరించాలి. మనము హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాంను విశ్వసించినాము. ఎందుకనగా ఈ కాలంలో హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో షైతాన్‌ది చివరి యుద్ధము. కాని మనము మన ఆచరణల ద్వారా, అధికారుల వ్యవహార శైలి వలన మన పిల్లలను, యువకులను షైతాన్ అభిమానంను చూపించి తన ఆధీనంలోకి తీసుకున్నచో షైతాన్‌కు అవకాశంను కల్పించినవార మగుదుము. ,ఇలాంటి అధికారులు పురుష లైనను, మహిళలు అయినను వారు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహాయకులు కాకుండా షైతాన్‌కు సహకరించిన వారిగా భావించబడుదురు. కావున ప్రతి అధికారుడు ముందుగా తనను తాను షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, మరియు జమాఅత్ సభ్యులను కూడ రక్షించుటకు ప్రయత్నించవలెను.

కావున అల్లాహ్ తాలా మనపై కురిపించిన అనుగ్రహమును మనము అర్థం చేసుకోవలసి యున్నది. అల్లాహ్ తాలా ప్రీతిని అర్థం చేసుకోవలసి యున్నది. వివేకం గల ప్రతి ఒక్క అహ్మదీ యువకులు, యువతులు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము పొందుట, అహ్మదీ గృహములలో జన్మించుట అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు ఉపకారంగా భావించవలెను. అందువలనే తమ కన్న పెద్ద వారి, అధికారుల, పండితుల వ్యవహారశైలి తమను జమాఅత్ వ్యవస్థ నుండి దూరం చేయునట్లు గాకుండా షైతాన్‌ను ఓడించుటలో హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి సహాయకులుగా నిలుచునట్లు ఉండవలెను. అందుకొరకు అల్లాహ్ తాలాతో దు:ఆ చేయవలెను.

ఇదే విధముగా ప్రత్యేకించి ఏవరికైతే ధార్మక భాధ్యతలను అప్పగించడమైనదో, జమాఅత్ సభ్యులకు మార్గదర్శనంను సూచించు మరియు వారి క్రమ శిక్షణ భాధ్యతలు ఏవరికైతే అప్పగించ బడ్డాయో వారందరు తమ ఆచరణలను, వాక్కులను అల్లాహ్ తాలా ప్రీతికి అణుగుణంగా మార్చుకొనుటకు ప్రయత్నించవలెను. మరియు వారి వలన ఏ ఒక్కరు కూడ షైతాన్ దరికి చేరకుండ తగిన జాగ్రతలు తీసుకోవలెను. మరే విధముగా కూడ ఏ జమాఅత్ వ్యక్తి షైతాన్ అడుగు జాడలలో నడవకుండా చూసుకొనుమని అల్లాహ్ తాలాతో ప్రత్యేకించి దు:ఆలు చేయవలెను.

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రాయశ్చితం వైపు ఆసక్తిని కల్పించుచు ఒక చోట ఇలా తెల్పిరి: " మానవుడు అన్ని రకాల పాపాల నుండి అవి బహిర్గతమైనవే అయినను, అంతర్గతమైనవే అయినను, వాటి అవగాహణ యున్నను, లేకున్నను, చేతులు, కాళ్ళు, నాలుక, ముక్కు, కన్నులు వీటన్నింటికి సంబంధించినవే అయినను ఆయా పాపముల నుండి ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకొను ఏర్పాటును అల్లాహ్ తాలా కల్పించినాడు. మరల ఇలా తెల్పెను: నేడు మనము హ్జ్రత్ ఆదమ్ (అ) దు:ఆను అధికంగా పఠించవలెను. "రబ్బన జలమ్నా అన్ఫుసనా వ ఇల్లం తఘ్ఫిర్లనా వ తర్హంనా లనకూనన్న మనల్ ఖాసిరీన్" అనగా ఓ మా సంరక్షకుడా! మేము మా ప్రాణాలపై దౌర్జన్యం చేసుకున్నాము, ఒక వేళ నీవు మమ్ములను క్షమించనిచో మరియు మాపై నీ కరుణను చూపించనిచో మేము నష్టమును పొందెదము". మరొకచోట మనలను ఉద్దేశించి ఇలా ఉపదేశించిరి:

"ప్రియులారా! అల్లాహ్ తాలా ఆదేశాలను చిన్న చూపు చూడకండి, నేటి తత్వవేత్తపు విషం మీపై ప్రభావం చూపకూడదు, ఒక బాలుని వలే అతని ఆదేశములను అనుసరించుము, నమాజ్‌ను సల్పుము, నమాజ్‌ను సల్పుము, అది శక్తులన్నింటికి మూలం, నీవు నమాజ్ సలుపుటకు నిలబడినచో కేవలం మొక్కుబడి చెల్లించినట్లు నమాజ్ సలుపకుము ఏవిధముగానైతే బాహ్యంగా వజూ చేసుకుందురో అదే విధముగా అంతరాత్మకు కూడ వజూ చేయుము మరియు అన్యారాధకుల ఆలోచనల నుండి మీ అవయవాలను పరిశుభ్రము చేసుకొనుము. ఆ తరువాత నీవు ఆ రెండు వజూలతో నమాజ్ కొరకు నిలబడుము. మరియు నమాజ్‌లో అధికంగా దు:ఆలు చేయుము. దు:ఖించుటను, రోధించుటను అలవర్చుకొనుము, తద్వారా నీవు కరుణించబడుదువు. సత్యమును అవలంభించుము, సత్యమును అవలంభించుము, అతడు ఎల్లప్పుడు మిమ్ములను పరిశీలించుచూనే ఉన్నాడు, అన్ని విషయాలలో సత్యమును అవలంభించుము. ప్రతి ఆంశంలో అల్లాహ్ తాలా నన్ను చూచుచున్నాడని నీవు భావించుకొనుము, మీ హృదయాలు ఎలా ఉన్నాయని అతడు మిమ్ములను పరిశీలించుచున్నాడు, మానవుడు అతడిని కూడ మోసం చేయగలడా? అతని ఎదుట కూడ మోసకారి తనం చెల్లునా? తన దుష్ఠ కర్మలను ఆ స్థాయికి చేరవేయు వ్యక్తిని మించిన దురదుష్ఠ వంతుడు మరొకడు గలడా? అతని దృష్ఠి దైవమే లేదను స్థాయికి చేరినచో అతడు త్వరగా నాశనమగును. ఇలాంటి వారిని గూర్చిన చింతన అల్లాహ్ తాలాకు ఏమాత్రం ఉండదు." మరల ఇలా తెల్పెను: "ఈ ప్రపంచపు పసలేని వాధనలే ఒక పెద్ద షైతాన్, ఈ ప్రపంచపు అప్రయోజనపు తత్వమే ఒక ఇబ్లీస్, కేవలం తత్వం, లాజిక్‌లు మొ॥నవన్ని షైతాన్ వేషాలు, కేవలం తత్వం, వాధోపవాధలపై నడిచినచో విశ్వాసపు కాంతి మందగించును. వైశమ్యాలు ఏర్పడును. చివరికి నాస్తికత్వం వరకు చేరును, కావున వాటి నుండి నిన్ను నీవు రక్షించుకొనుము, పేద, నిస్సహాయుకుల తత్వంను కల్గి యుండుము, ఏ విధముగానైతే పిల్లవాడు తల్లిని అనుసరించునో అదే విధముగా ఎలాంటి సందేహాలకు చోటు ఇవ్వకుండా అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుము, పవిత్ర ఖుర్ఆన్ భోధనలు దైవభీతి యొక్క ఉన్నతమైన స్థానం వరకు చేరవేయును. వాటిని ఆలకించుటకు శ్రద్ద చూపుము, వాటికి అను గుణంగా తమను తాము చక్కదిద్దుకొనుము.

అల్లాహ్ తాలా మనందరిని షైతాన్ అడుగు జాడల నుండి కాపాడును గాకా! అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లుచూ, అతని ఆదేశాలను పాటించు శక్తిని ప్రసాధించును గాకా! పవిత్ర ఖుర్ఆన్ భోధనలకు అణుగుణంగా నడుచుకొను స్థోమతను ఇచ్చును గాకా! షైతాన్‌ను ఓడించిన తన అవతారుణ్ణి స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు చేకూర్చినందున మనము అతనికి ఎల్లప్పుడు కృతజ్ఞులమై ఉందుము గాకా! హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో చేసిన బైఅత్ వాగ్దానాలను నెరవేర్చుతు షైతాన్ దాడులను తిప్పికొట్టుచు, దానిని ఆపజయం చేయువారిలో చేరు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు ప్రసాధించును గాకా! అల్లాహ్ తాలా మనకు ఈ అవకాశంను కల్పించును గాకా! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................